# వైజ్ఞానిక సౌర శక్తి సాధన

**21 వ శతాబ్ది – ఉజ్వల భవిష్యత్తు –**
**రెండవ భాగము**
**మహాపూర్ణాహుతి పుస్తకమాల – 2**
**(పేజి 42 నుండి)**

**హిందీ మూలరచన : వేదమూర్తి, తపోనిష్ఠ, యుగద్రష్ట పండిత శ్రీరామ శర్మ ఆచార్య**

ఈనాడు వైజ్ఞానికులందరూ సూర్య ఊర్జని (సోలార్ ఎనర్జి) ఉపయోగించుకోగలిగితే ప్రపంచంలో నేడు పర్యావరణములో ఉన్న అనేక కాలుష్యాలను నివారించవచ్చు. ఈ ధ్యానము దీనికి ఒక వైజ్ఞానిక విధానము.

“కనులు మూసుకుని ఉదయిస్తున్న స్వర్ణిమ సవితను ధ్యానము చేయాలి. ఆ స్వర్ణిమ సూర్య కిరణములు తమ శరీరముల లోపలికి ప్రవేశించడము వల్ల వాటి స్థితి చంద్రుని వలె అవుతున్నదని భావన చెయ్యాలి. సూర్యుని నుండి ప్రకాశమును గ్రహించిన చంద్రుడు మెరుస్తూ, తన శీతల ప్రకాశముతో రాత్రిని ప్రకాశింపచేసి అమృతమును కురిపిస్తాడు. ధ్యానస్థితిలో
భావన ఎలా ఉండాలి అంటే సూర్యకిరణములు సాధకుని శరీరములో ప్రవేశించినాయి. శరీరములోని అంగ ప్రత్యంగములో చంద్రుని అమృతజ్యోతి నిండిపోయింది. ఈ జ్యోతి ప్రపంచమంతా వ్యాపించి అమృతజ్యోతితో నిండిన వాతావరణము నిర్మిస్తోంది. దానితో పదార్ధములు, ప్రాణులు అనుప్రాణితమవుతున్నాయి. ఉపయోగకర దానితో పదార్ధములు నిర్మించబడుతున్నాయి. అవాంఛనీయతలు తొలిగిపోతున్నాయి.

గాయత్రీ మంత్రము సూర్యమంత్రము. ఎవరికి గాయత్రీ మంత్రము పై శ్రద్ధ వుంటుందో వారు పైన చెప్పిన ధ్యానముతో పాటు గాయత్రి మంత్రమును మానసికంగా జపించవచ్చు.”

పరమ పూజ్య గురుదేవులు పండిత శ్రీరామ శర్మ ఆచార్యగారి వాణితో కలిపి 24 సార్లు గాయత్రీ మంత్రము జపించినచో అది 24,000 సార్లు జపించిన, లఘు అనుష్ఠానముతో సమానము అని వారే స్వయముగా చెప్పినారు. దీని కొరకు ఈ ఇంటర్నెట్ లింక్ ని చూడగలరు.

http://www.th8revolution.com/content/chant-gayatri-mantra-world-peace